# గలగలా గోదారి

శైలయ్య

కామయ్యశెట్టి కడుపునొప్పితో ఉంగలు చుట్టుకు పోతున్నాడురా అబ్బాయ్. ఆ బాధ వర్ణనాతీతంగా వుంది. అక్కడికీ వాము వేయించుకుని నమిలాడు, భార్య చెప్పినవి మింగాడు, కాచిచ్చిన కషాయాలు కక్కుకుంటూ తాగాడు. అయినా, ఏమీ గుణం కనిపించ లేదురా అబ్బాయ్. నేలమీద పడి దొర్లినవాడు దొర్లుతూనే వున్నాడు.

ఓ పక్కన కడుపునొప్పితో బాధపడుతుంటే అంతకు మించి దుకాణం తెరవడం కుదరలేదన్న బాధ మరీ ఎక్కువగా వుంది. వీటన్నిటినీ మించిన మరో బెంగ కామయ్యని పీడించేస్తోందిరా. అదేవిటంటే, తన కడుపు నొప్పి తగ్గడం కోసమని దుకాణంలో వున్న శొంఠి, మిరియాలు వగైరా అన్నీ తనకేది తోస్తే అది అంది పుచ్చుకుని కషాయమో, మరోటో చేసి తనకి పట్టించేస్తోంది భార్యామణి. ఆవిడ వరస మాస్తూ వుంటే దుకాణంలో వున్న సరుకులన్నీ అతగాడి కడుపునొప్పి పేరుతో గుండం చేసేలా వుంది. అవన్నీ చాలవన్నట్టు అడ్డమైన దేముళ్ళకీ మొక్కేస్తోంది. ఆ మొక్కడం అనేది - ఏదో పది తమలపాకులతో ఆకు పూజో, తప్పదనుకుంటే ఏబులం పటికబెల్లమో, మరీ తప్పదనుకుంటే ఒక కొబ్బరికాయో అయితే ఫరవాలేదు. నాలుగు పూటలు అభోజనం వుండి, ఆ నష్టాన్ని భర్తీ చేసుకోవచ్చు. ఆవిడ మొక్కుల జాబితా వింటున్నకొద్దీ అతగాడి కడుపు మెలికలు తిరిగిపోతోందిరా. ఆ మొక్కులన్నీ నిజంగా తీర్చేస్తే, ఆ నష్టం పూడ్చడానికి ఎన్ని జన్మలు అభోజనం వున్నా ప్రయోజనం వుంటుందనే ఆశ సుదూరంలో అవపట్టంలేదు. వాటినన్నిటినీ మించిన మరో మహత్తరమైన బెంగతో శెట్టి తాలూకు కడుపు విలయతాండవం చేసేస్తోందిరా. ఆ బెంగకు హేతువు వైద్యుడు అనబడే రూపంలో వుందిరా అబ్బాయ్.

కామయ్యశెట్టి భార్యకి మొగుడు మీదకన్నా తన మాంగల్యం మీద అభిమానమెక్కువ. ఆ మంగళ సూత్రం ఆవిడ మెడలో వేళ్ళాడుతూ వుండాలంటే శెట్టి ప్రాణం పోవడానికి వీల్లేదురా. అందుకు ఆ కాల యముడితోనైనా ఆవిడ పోట్లాటకు సిద్ధమే. శెట్టి యొక్క కడుపు నొప్పి వరస మాస్తూవుంటే అంతటి భారీ శరీరంలోనూ వుండడాని కెక్కడా చోటు దొరక్క, ఆ ప్రాణవాయువు కాస్తా గాల్లో కలిసిపోయేలా వుందిరా. కాళ్ళూ, చేతులూ చచ్చుబడిపోయి, మాపూ-చెవీ శిథిలమైపోయినా ఆవిడకిబ్బంది లేదు. ఆ ప్రాణవాయువు అలా శెట్టి గొంతుకలో గురకపెడుతూ వుంటే చాలు. రాసుకోదానికింత పసుపుకి, నుదుటి నిండుగా రూపాయి కాసంత ప్రమాణంతో పెట్టుకోదాని కింత కుంకుమకి కరవు లేకుండా వుంటే చాల్రా అబ్బాయ్ ఆవిడకి. అందుకోసమని ఏ క్షణంలోనైనా, ఆ ఊళ్ళో వున్న ఏకైక భిషగ్వరేణ్యుడైన వెంకటప్పయ్యని పిలిచేసేలా వుందావిడ వాలకం. ఆ భయమే శెట్టిముందు భూతకిలా వుంది. అందుకని నొప్పి తగ్గిపోయిందని తనని తాను నమ్మించుకోదానికి విశ్వప్రయత్నం చేస్తున్నాడ్రా అబ్బాయ్. ఆ కడుపునొప్పి అంతకు తగ్గదే. ఉన్నట్టుండి పోట్లగిత్తలా పొడిచేస్తోంది.

వెంకటప్పయ్య మంచి హస్తవాసిగల వైద్యుడిగా ఆ చుట్టుపక్కల పేరొందిన వైద్యుడు. అతగాడు చేసేది

## కామయ్యశెట్టి - కడుపునొప్పి

చిట్కా వైద్యం. చిట్కా వైద్యమనీ ఒకటుందిలే. మూలికలతోటీ, పసర్లతోటీ చేసే వైద్యమది. ఆ చిట్కా వైద్యం వంశపారంపర్యంగా అతగాడికి సంక్రమించింది. ప్రావీణ్యత వైద్యం చెయ్యడంలో కుదురుకుంది కాని, వ్యవహరించడంలో కుదరలేదురా. ఆ వూరికి కూత వేటు దూరంలోనే భీమవరం. ఆ భీవరంలో ఎల్.ఎం.పి. డాక్టర్లు వున్నా, అందరూ వెంకటప్పయ్య దగ్గరే వైద్యం చేయించుకునేవార్రా. అతగాడి దగ్గర మందు పుచ్చుకున్న అరఘడియ తరవాత ఆ రోగం కలికంలోకి కూడా కనిపించదని ప్రతీతి. అంతటి ఘనవైద్యుడురా వెంకటప్పయ్యంటే. ఆ ఘనతంతా వైద్యం వరకే పరిమితంరా. అమాయకత్వమూ, ప్రథమ కోపమూ తప్ప వ్యవహార దక్షత లేదురా అబ్బాయ్.

తనకొచ్చింది ఆషామాషీ కడుపునొప్పి కాదనీ, వెంకటప్పయ్య చెయ్యిపడితేనేకాని అది వదలదనే అభిప్రాయమూ కామయ్యకి అంతరాంతరాల్లో నిశ్చయమవుతోందిరా. వెంకటప్పయ్యని పిలిస్తే అతని కివ్వాల్సిన ఫీజు మాటటుంచి స్వర్ణ భస్మాలనో, మౌక్తిక భస్మాలనో ఏవి వాడమంటాడో, వాటి ఖరీదెంతవుతుందో అంటూ బెంగెట్టేసుకుంటున్నాడ్రా కామయ్య.

భర్త వాలకం మాస్తూవుంటే తన మాంగల్యాని కెక్కడ ఎసరుపెట్టేస్తాడో అని గాభరాపడిపోతోందిరా ఆ యిల్లాలు. ప్రాణమైనా యివ్వడానికి సిద్ధపడతాడుగానీ, దమ్మిడీ కూడా పోనివ్వని తత్వం తన భర్తదన్న సంగతి తెలుస్రా ఆవిడకి. తెలిసినా, మాంగల్యం కాపాడుకోవడంలో సతీ సుమతికేమీ తీసిపోదురా ఆవిడ.

అబ్బాయ్, వెంకటప్పయ్యకి కబురు వెళ్ళిందిరా.

"అమ్మా! ఇలా ముదరబెట్టేశారేమిటి" అన్నాడ్రా వెంకటప్పయ్య ఆందోళనతో.

"ముదరబెట్టడమేటి, పొద్దుటేగా వచ్చింది" అన్నాడ్రా కామయ్య.

"కొన్ని రోగాల విషయంలో ఎప్పుడొచ్చాయా అన్నది కాకుండా, ఎంత తొందరగా కుదుర్చుకున్నామా అన్న దానికే ప్రాధాన్యత వుంటుందయ్యా కామయ్యా!"

"ఆ సింగినాదం. ఆర్భాటం సెయ్యకపోతే వైద్యుడెట్టాగవుతాడ్లే."

"అంటే లేని రోగాన్ని వుందని చెబుతున్నావంటావా?" అన్నాడ్రా వెంకటప్పయ్య. ముక్కు మీదికి దూకెయ్యడానికి కోపం సిద్ధంగా వుంది.

"ఆ మాట నేనెందుకంటాను. అనోసరంగా ఆర్భాటం సెయ్యొద్దన్నాను."

"బాబ్బాబు, ఆయన మాటలకేంటండే. నా పసుపు కుంకుమలకి ఎగనామం రాకుండా మాడండి" అంటూ వెంకటప్పయ్యని బతిమాలుకుందిరా కామయ్య భార్య.

"ఇదిగో మాడమ్మా. మీ ఆయనకి వెంటనే వైద్యం జరిగితే మంచిది. లేకపోతే జీవుడు వెళ్ళ దాటెయ్యడానికి సిద్ధపడిపోతున్నాడు" అన్నాడ్రా వెంకటప్పయ్య నిష్కర్షగా. కోపం ముక్కుమీది కొచ్చేసింది.

"వాము పాయో, శొంఠికొమ్మో వాడితే పోయే దానికి ఏటీ గొడవ. కడుపునొప్పి పేరు సెప్పి కొంప కాస్తా గుండం సేసేలాగున్నారు" అన్నాడ్రా కామయ్య అంత బాధనీ పక్కకి నెడుతూ. ఈలోపున ఆ కడుపు నొప్పి 'ఖణేల్'మని పొడిచేసిందిరా. "అమ్మో" అంటూ గిజగిజలాడిపోయాడ్రా ఆ జీవుడు.

"అలాగే కానియ్యవమ్మా. అతగాడి ముచ్చటే తీర్చు" అంటూ లేచిపోయాడ్రా వెంకటప్పయ్య. కోపం ముక్కు చివరికొచ్చి దూకేసింది.

కామయ్య భార్య అమాంతం వెంకటప్పయ్య కాళ్ళ మీద పడిపోయిందిరా అబ్బాయ్. "బాబ్బాబు, సచ్చి మీ కడుపునడతాను. మీరు శాంతంగుండండి. ఈ ముదనష్టపోడు నా తాడు తెంపేసేలాగున్నాడు" అని వెంకటప్పయ్యని బతిమాలుతూ కామయ్యకి మాపుడు వేలు మాపిస్తూ, "ఇదిగో, నీ పీనాసితనం మండి పోయిరి. సెప్పేది సరిగా యిను. నీ కాలయినా, కన్నయినా పోయినా, నీ పేణం మటుకు పోనిచ్చేదిలేదు. నా తాడు తెగడానికీల్లేదు" అని ఖరాఖండీగా చెప్పేసిందిరా.

శాంతించిన వెంకటప్పయ్య కాస్త నిదానించి కామయ్యని మరోసారి పరికించి ఆ దుకాణంలోంచే శొంఠికొమ్ము తీసుకుని అరగదీసి, అందులో ఏదో రంగరించి సెట్టిచేత నాకించాడ్రా అబ్బాయ్. సరిగ్గా లెక్కపెట్టినట్టు మంచులో తడిసిన మద్ది చెక్కలా అరఘడియలో లేచి కూచున్నాడ్రా కామయ్యశెట్టి. అంతటి కడుపునొప్పి హారతికర్పూరంలా హరించుకు

పోయిందనుకో.

లేవి చూదున్న కామయ్యశెట్టి ఓసారి మట్టూ మసుకున్నాడా. వెంకటప్పయ్యని మాస్తూ, 'నువ్వు మా పెద్ద గొప్ప వైద్యుడివయ్యా. నా శొంఠికొమ్మెట్టే నా రోగం తగ్గించేశావు'' అంటూ గంగలా నవ్వాడా. నవ్వుతూ, ''ఇదిగో అలా సూత్తావేటి. బేగీ ఓ గళాసుడు మజ్జిగ దాగం పట్టా'' అని భార్యకి పురమాయించి, భార్యలా లోపలికెళ్ళగానే 'అందాకా యిదుంచండి. సిల్లరకొట్టోడ్ని'' అంటూ వెంకటప్పయ్య చేతిలో అర్థ రూపాయి కాసు వెండిది పెట్టాడా. ఆ రోజుల్లో పావలాలు కూడా వెండివే వుండేవిలే.

''ఏమిటదీ'' అన్నాడా వెంకటప్పయ్య.

''అర్థరూపాయి. వెండిదే. నిఖార్సైందే.''

''ఎందుకూ?''

''ఎందుకేటి - మందియ్యలేదేటి. బలేవోరే.''

''ముష్టేస్తున్నావా. మూడు వరహాలెట్టక్కడ'' అన్నాడా వెంకటప్పయ్య ఉక్రోషం నిండిన కోపంతో.

''ఏటివో సేద్దావనే. నా దుకాణంలో శొంఠి కొమ్మెట్టి నాకే వైద్యం చేసి మూడొరగాలు కావాలంట మూడొరగాలు. శొంఠికొమ్ముకి డబ్బులు విరక్కొయ్య లేదు సంతోసించు.''

''అంతేసంటావ్.''

''అంతేనేటి నాయనంతే. గోర కలి కాకపోతే కడుపు నొప్పికి మూడొరగాలు వైద్యమా. అప్పనంగా పన్నెండు రూపాయిలు దోసేద్దావనే'' అన్నాడా కామయ్యశెట్టి. ఆ అర్థరూపాయి కాసుని గల్లాపెట్లో పడేసుకుంటూ.

ఈ లోపున శెట్టి భార్య మజ్జిగ తీసుకువచ్చిందిరా ''ఏటయ్యా రబస'' అంటూ.

''సూడమ్మా! అర్థరూపాయిస్తున్నాడు'' అన్నాడా వెంకటప్పయ్య ఉడుకుమోత్తనంతో.

''అదేటయ్యా'' అని గదమాయించిందిరా కామయ్య నావిడ.

''ఏటే - కడుపునొప్పికి మూడొరగాలు కావాలంట ఈ వైద్యుడిగోరికి. శొంఠికొమ్మెట్టి వైద్యం. సార్ల బస్మంగానీ యేసాడా, మూడొరగా లిచ్చెయ్యడానికి'' అన్నాడా కామయ్య. అతడి వరస మాస్తే ఆ అర్థ రూపాయి కూడా ఇచ్చేలా లేడు.

''ఆయన మాటకేంటిలెండి. నా పసుపు, కుంకుమ నిలబెట్టారు. నే నిత్తానుండండి'' అందిరా కామయ్య భార్య.

''ఏటే నువ్విచ్చేది. నువ్వుగానీ ఆ పన్జేసావంటే ఈ రెండీసెల రాయితోటి నా తల సితకబొడిచేసు కుంటాను. నీ తాడు తెగిపోద్ది'' అనేసాడా కామయ్య. ఆవిడ వెంకటప్పయ్యకేసి నిస్సహాయంగా సూసిందిరా అబ్బాయ్.

ఏమీ చెయ్యలేని వెంకటప్పయ్య ఉడుకుమోత్తనంతో ఇల్లు జేరాడా. ఈ వైనమంతా తెలుసుకున్న నీబోటి మిత్రుడు వెంకటప్పయ్యని తీసుకుని భీమవరం కోర్టులో కేసెట్టాడా. అప్పుడు కన్నబాబుగారే వున్నారా అబ్బాయ్ మున్సబుగా.

ఇరు పక్షాల వాదాలు విన్నాక ''ఏమయ్యా కామయ్య శెట్టీ, నీకు ఈ వెంకటప్పయ్యగారు వైద్యం చెయ్యడం నిజమేనా'' అనడిగార్రా కన్నబాబుగారు.

''అయిబాబో - నిజవేనండి. కాదని ఎలాగంటా నండే.''

''ఉదయం నుంచీ నువ్వు కడుపునొప్పితో బాధపడ్డ మాట వాస్తవమే కదా.''

''అయ్యబాబో - సత్తె ప్రమాణకంగా నిజవేనండి. మాయదారి నొప్పి కొంప ముంచేసిందండి.''

''వెంకటప్పయ్యగారు రాక మునుపు నువ్వు అన్ని విధాలైన, శొంఠికొమ్ము అరగదీసి పట్టించడంతో సహా ప్రక్రియలు చేసి వున్నావు కదా.''

''ఆయ్. సెత్తవండి.''

''మరి నీ కడుపు నొప్పి తగ్గిందా?''

''తగ్గలేదండి. తగ్గిపోయేదేమోనండి. మా ఆడోళ్ళు గాబరాపడిపోయారండి.''

''నిజవేనండి. ఉత్తి శొంఠికొమ్ముతో వైద్యం చేసి మూడొరగా లడగడం అన్యాయవంటానండి.''

''నీకు వైద్యం తెలుసునా?''

''తెలియదండి.''

''మరి, ఆయన శొంఠికొమ్ముతోపాటు మరేదో కలిపారని సాక్ష్యంలో ఒప్పుకున్నావు కదా. తద్వారా నీ కడుపునొప్పి ఆయన చెప్పినట్టు అరఘడియలో తగ్గడం వాస్తవమే కదా.''

''సెత్తవండి.''

''అది ఆయన ప్రతిభ అని ఒప్పుకుంటావా?''

''సెత్తవండి.''

''మరి ఆయన ప్రతిభకు తగ్గ మేరకు ఆయనడిగిన ఫీజు ఇవ్వడానికి నీకు అభ్యంతరమేమిటి?''

''మరేం లేదండి. నా దుకాణంలో శొంఠికొమ్మెట్టి వైద్యం చేసి, అంత డబ్బడగడం అన్యాయవండి.''



''అయితే, వెంకటప్పయ్యగారి మందువల్ల తగ్గలే దంటావ్.''

''అలా ఎందుకంటానండి. ఆరి సేతిలో ఏదో మాత్యం వుండాలండి.''

''అయితే, ఆయనడిగిన ఫీజు ఎందుకివ్వనంటావ్?''

''అలాగన్లేదండి. మందెయ్యకపోతే సచ్చిపోతానని మా ఆడోళ్ళని భయపెట్టేశారండి.''

''నీకు ప్రాణాపాయం లేకపోయినా ఆయన అనవస రంగా బెదిరించారంటావ్.''

''అలాగన్లేదండి. ఉత్తినే బెదరగొట్టేసారంటానండి.''

''అయితే, భయపడవలసిన అవసరం లేకుండానే నీ దగ్గర ఎక్కువ డబ్బు దండుకోవాలనే వుద్దేశంతోటే ఆయన ప్రవర్తించారంటావ్.''

''అలాగన్లేదండి. నొప్పొచ్చిన మాట నిజవేనండి. అది కొంప ముంచేత్తదేమోనని భయపడిన మాట

''శొంఠికొమ్ము విలువెంత?''

''అర్ధణా వుంటుందండి.''

''ఆహా! వైద్యం చెయ్యడంలో తనకున్న నైపుణ్యంతో నువ్వు వాడినా ఫలితం కనిపించని శొంఠికొమ్ముతోటే వైద్యం చేసి సవాలు చేసినట్టుగా అరఘడియలోనే నీకు వచ్చిన కడుపునొప్పిని నివారించి నీకు ప్రమాద స్థితిని తప్పించినందుకుగాను నీ దుకాణంలోంచే తీసుకుని వాడిన శొంఠికొమ్ము వెలకింద అర్ధణా మినహాయించి, మిగతా పదకొండు రూపాయిల పదిహేనణాల అర్థ ణాయున్నూ, ఈ వ్యాజ్యపు నిమిత్తమై ఆయన కైనటు వంటి ఖర్చులతో సహా వెంకటప్పయ్యగారికి నువ్వు ఇచ్చుకోవలసిందే'' అని కన్నబాబుగారు తీర్పుచెప్పార్రా అబ్బాయ్.

ఆ విధంగా కామయ్యశెట్టిగారి కడుపునొప్పి తగ్గిందిరా.